

నాగర్‌కర్నూల్ రాయిపాకులలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మన్ననూర్ విఘ్నేశ్వరుని మండపంలో భక్తులు



తాడూరులో పూజలో పాల్గొన్న భక్తులు



వెల్దండలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# కనులపండువగా వినాయక ఉత్సవాలు

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు 5వ రోజు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. విభిన్న ఆకృతిలో ఉన్న వినాయకులను కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. పలు మండలాల్లో మహిళలు బొడ్డెమ్మలు, కోలాటాలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. – సాక్షి, నెట్‌వర్క్

## క్లుప్తంగా

### నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

**ఉప్పునుంతల:** కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న అధిక వర్షాలకు మండలంలో పంటలు నష్టపోయిన రైతులను, ఇతర బాధితులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మట్టి ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు. హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**నాగర్‌కర్నూల్ రూరల్:** యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు మల్లేష్‌గౌడ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న విస్తృతంగా సాగు చేశారని, కురుస్తున్న వర్షాల వల్ల పంటలు ఎర్రబారి పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసి సకాలంలో యూరియా అందించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ యాదవ్, జిల్లా నాయకులు సుధాకర్‌గౌడ్, గంగోజీ, శ్రీనివాసులు, రవీందర్‌గౌడ్, కొత్త శ్రీనివాసులు, రాజు,చైతన్యం పాల్గొన్నారు.

### త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

**తెలకపల్లి:** ఇందు జ్ఞానిక వేదిక ప్రబోధ సేవ సమితి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై ఆదివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని తాళ్లపల్లిలో ఇంటింటికి భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సాయిశంకర్, నర్సింహ, రాములు, శివలీ, స్వప్న, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కొల్లాపూర్ రూరల్/పెద్దకొత్తపల్లి:** కొల్లాపూర్ పట్టణంతో పాటు పెద్దకొత్తపల్లిలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు భారీ ర్యాలీ చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, రవినాయక్, నాగరాజు, జక్కుల నర్సింహ, రమేష్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య పరిష్కారం



**మన్ననూర్:** వారం రోజులుగా ప్రశాంతినగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామంలోని మాజీ వార్డు సభ్యుడు పరమేష్, యువకులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోగా గ్రామం సమీపంలో ఉన్న బోరు మోటారు కూడా మరమ్మతుకు నోచుకోవడంతో తాగునీటి సమస్య తీవ్రతరం అయ్యింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు మోటారు మరమ్మతు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించారు. కాలనీకి చెందిన యువకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మట్టి రోడ్లకు మోక్షమెప్పుడో?

- వర్షాలకు దెబ్బతిన్న రహదారులు
- రాకపోకలకు ఇబ్బందులు



గుంతల మయంగా మారిన కొత్తకుంటపల్లి-అవుసలికుంట మార్గం

**లింగాల:** ఇటీవల కురిసిన వర్షాలకు పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. పూర్తిగా గుంతల మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరమ్మత్తులకు నోచుకోలేక పోవడంతో గ్రామీణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్లపై బురదతో నిండి పోయి ఆయా మార్గాలు ప్రమాదబరితంగా మారాయి. కొన్ని దశాబ్దాల నుంచి ఆయా రహదారులకు మరమ్మతు చేయకపోవడంతో సమస్య మరింత జఠిలమైంది. ప్రధాన మార్గాలు, లింక్ రోడ్లను పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గాలను బాగు చేయించక పోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లాలన్న ఇతర మార్గాల వెంట వెళ్లాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మరమ్మతుకు నోచుకోని రోడ్లు**

మండలంలోని కొత్తకుంటపల్లి నుంచి అవుసలికుంట మార్గం బీటీ రోడ్డుకు నిధులు మంజూరైన టెండర్లు ఖరారు కాక పోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ మార్గం ద్వారా అంబట్‌పల్లి ద్వారా నాయినోనిపల్లి మైసమ్మ ఆలయం వెళ్లే భక్తులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అదే విధంగా అవుసలికుంట నుంచి శాయిన్‌పేట వెళ్లే మార్గం అధ్వాన్నంగా మారింది. ఈ మార్గంలో వాగు ప్రవహిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని రోజుల పాటు రాకపోకలు నిలిచి పోయాయి. ఈ దారికి మరమ్మతులతో పాటు వంతెన నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. రాయవరం ప్రధాన మార్గం నుంచి కొత్తచెర్వుతండా వరకు ఉన్న మార్గం కంకర తేలి, గుంతల మయంగా మారడంతో తండావాసులు అంబట్‌పల్లి మార్గం నుంచి తండాకు రాకపోకలు కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. పాత రాయవరం–యాపట్ల వెళ్లే ప్రధాన మార్గం నుంచి అంబట్‌పల్లికి బైపాస్ మార్గం కూడా అధ్వాన్నంగా మారింది. ఆయా మార్గాలను బాగు చేయించుటకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిధులు మంజూరయ్యాయి**

కొత్తకుంటపల్లి నుంచి అవుసలికుంట మార్గానికి నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ పూర్తైన వెంటనే పనులు మొదలు పెడతాం. కొన్ని మార్గాలలో కాజువేలపై బ్రిడ్జి నిర్మాణాలను చేయుటకు ప్రతిపాదనలు పంపించాం.

– శ్రీనివాసులు, పీఆర్ ఏఈ

**బీటీగా మార్చాలి**



రాయవరం ప్రధాన మార్గం నుంచి కొత్తచెర్వుతండా వరకు ఉన్న కంకర రోడ్డును బీటీగా మార్చాలి. ఈ దారిగుండా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

– మొగిలి మల్లేష్, మాజీ సర్పంచు కొత్తచెర్వుతండా

**పనులను ప్రారంభించాలి**



కొత్తకుంటపల్లి నుంచి అవుసలికుంట మార్గం దాదాపు 3 కిలోల మీటర్లు అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు బీటీగా మార్చేందుకు నిధులు మంజూరైనా టెండర్ ఖరారు కాలేదు. అధికారులు చొరవ తీసుకొని పనులను ప్రారంభించారు.

– రాజీవ, కొత్తకుంటపల్లి

# ఘనంగా గణనాథుల నిమజ్జనం



అచ్చంపేట మండలం నడింపల్లి చెరువులో వినాయక ప్రతిమను నిమజ్జనం చేస్తున్న చిన్నారులు



దాండియా ఆడుతున్న చిన్నారులు

**బిజినేపల్లి/అచ్చంపేట రూరల్/ఉప్పునుంతల/వెల్దండ/దోమలపెంట:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. బిజినేపల్లి మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన ఆర్యవైశ్య గణపయ్యకు సప్తనది జలాలతో నిమ్మజనం నిర్వహించారు. అచ్చంపేటలో డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలు, నృత్యాల హోరుతో గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు హోరెత్తించారు. పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల్లో ఘనంగా వినాయక నిమజ్జనం నిర్వహించారు. వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో శోభాయాత్రగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. వీడ్కోలు పలుకుతూ భక్తులు నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. మండపాల వద్ద లడ్డూను వేలం పాట పాటారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశైలం, భద్రాచలం, డిండి, బాపన్‌కుంట, తాడూరు చెరువు వద్ద వినాయకులను నిమజ్జనం చేశారు. ఈగలపెంటలోని జెన్‌కో కాలనీలో ఎఫ్ టైపు లైన్‌లో చిన్నారులు గల్లీ గణేష్‌ను నిమజ్జనం చేశారు. ఉప్పునుంతల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. భజనలు, యువకుల నృత్యాలు, మహిళల బతుకమ్మ ఆటా పాటలతో సందడి చేశారు. చెరువులు, కుంటల్లో నిమజ్జనానికి తరలించారు. చేశారుచేస్తున్నారు. వెల్దండ: మండలంలోని పోషమ్మతండాలో ఉట్లు కొట్టారు.



వెల్దండ మండలం పోచమ్మతండాలో..

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

**చారకొండ:** మండలంలోని జూపల్లిలో యాదవుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని అలంకరించి, యాదవ కులస్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఊరగింపుగా వెళ్లారు. పురవీధుల గుండా మహిళలు, శివసత్తుల పునకాలు ఊగారు. గ్రామ దేవతలకు ప్రదక్షణలు చేసి, పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. గ్రామస్తులు అమ్మవారి ఆలయాన్ని చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటయ్య యాదవ్, పొలాది బాలరాజు, రాములు యాదవ్, బిక్షపతి యాదవ్, లింగం యాదవ్, కులస్తులు కదారి అంజనేయులు, కదారి జంగయ్య, గూడురి మల్లేష్, రామస్వామి, శ్రీను రాజు యాదవ్, శ్రీరాములు యాదవ్, కాలురి జంగయ్య, శ్రీను, గోరేంట్ల మల్లేష్ , రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పాత పెన్షన్ సాధించేవరకు పోరాడుతాం



పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

**కల్వకుర్తి రూరల్:** పాత పెన్షన్ సాధించేవరకు పోరాడుతామని టీజేఈజేఏసీ డివిజన్ చైర్మన్ సురేష్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సెప్టెంబర్ 1 పాత పెన్షన్ సాధన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బస్ భవన్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో జరిగే కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజేష్ కుమార్, రాజేందర్, నెహ్రూ ప్రసాద్, కృష్ణారెడ్డి, జమీల్ అహ్మద్, సందీప్ కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



కల్వకుర్తిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

**కందనూలు:** ప్రధాని నరేంద్రమోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలిలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా దిలీపాచారి మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ బూసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ శ్రీశైలం, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, యువమోర్చ జిల్లా కార్యదర్శి నరేష్‌చారి, ఆఫీస్ సెక్రటరీ చందు, తదితరులు పాల్గొన్నారు.

**క్షమాపణ చెప్పాలి**

**కల్వకుర్తి రూరల్:** దేశ ప్రధాని నరేంద్రమోడీకి రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బాబీ దేవ్, మొగిలి దుర్గాప్రసాద్, బోడ నరసింహ, రాంభూపాల్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు**

**వెల్దండ:** మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదగిరి, సింగల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, బాలస్వామి, గుద్దటి రామస్వామి, పరమేష్, చక్రవర్తిగౌడు, పరమేష్‌గౌడు, సుబ్బయ్యగౌడు, సురేష్‌రెడ్డి, అనిల్, ఉన్నారు.

### రక్తదాతలు ప్రాణదాతలు

**నాగర్‌కర్నూల్ క్రైం:** రక్తదాతలు ప్రాణదాతలని యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో చౌరస్తా అసోసియేషన్ సభ్యులు శివశంకర్ రెడ్డి, వరుణ్, అరుణ్ సాయి, సందీప్ రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



### పొంచి ఉన్న ప్రమాదం



**బల్మూర్:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన, సంతబజారు, కొండనాగులలోని ప్రధాన రహదారి పక్కన, వీరంరాజ్‌పల్లిలో ఇళ్ల మధ్యన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. కంచె లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### మైసమ్మ జాతరకు తగ్గిన భక్తులు



**పెద్దకొత్తపల్లి:** మైసమ్మ జాతరకు భక్తులు తక్కువ సంఖ్యలో హాజరై ఆదివారం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాల్లో గణనాథుల విగ్రహాల నిమ్మజ్జనం కారణంగా భక్తుల సంఖ్య తగ్గింది. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాల నుంచి మాత్రమే ప్రైవేటు వాహనాల్లో భక్తులు మైసమ్మ జాతరకు తరలివచ్చారు. 5 వేల మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నట్లు ఎండోమెంట్ అధికారి రామ్‌శర్మ తెలిపారు. భక్తులు లేక వ్యాపారాలు వెలవెల బోయాయి.

### కేసీఆర్, జనార్దన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**తాడూరు:** మండలంలోని మేడిపూర్ గ్రామాన్ని అనుసరించుకొని పారుతున్న దుందుబీ వాగుపై మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కృషిలో చెక్‌డ్యాం నిర్మించారని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చెక్‌డ్యాం నిర్మాణంతో రెండు పంటలకు నీరు పుష్కలంగా ఉంటుందన్నారు. రూ.లు 7.53కోట్లు నిధులతో చెక్‌డ్యాం నిర్మించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పరమేశ్వర్, నరేష్, మల్లేష్, రామస్వామి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**కొల్లాపూర్ రూరల్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం కాలక్షేపం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శివవర్మ, కమిటీ సభ్యులు బాలపీరు, కిరణ్ కుమార్, బత్తినిరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్లు విడుదల

**కొల్లాపూర్ రూరల్:** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కొల్లాపూర్ డివిజన్ చైర్మన్ వెంకటేష్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. హైదరాబాద్ ఆర్టీసీ కళాభవనంలో నిరసన కార్యక్రమాలకు ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర బ్యంగి కృష్ణప్రసాద్, వరప్రసాద్, వెంకటేశ్వర్లు, రాములు, నాగరాజు, కురుమయ్య, రబ్బాని, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ దేవాలయానికి రూ. 1.10 లక్షలు విరాళం



విరాళం అందిస్తున్న మాజీ సర్పంచ్ నర్సింహ

**చారకొండ:** మండలంలోని జూపల్లిలో పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ఆదివారం రూ. 1.10 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్వాహకులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

**రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.1.11 లక్షలు**

మండలంలోని జేపల్లిలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహప్రతిష్ఠ కోసం మాడ్గుల మండలం సుద్దపల్లి మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ రూ.1.11 లక్షలు విరాళంగా అందజేశారు. నాగర్‌కర్నూల్ మాజీ జెడ్పీవైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ రూ. 25 వేలు, జేపల్లి గ్రామానికి చెందిన మల్లెపాకుల వెంకటయ్య రూ. 10 వేలు విరాళంగా ఇచ్చారు. ఉప్పల చారీటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ దేవాలయ అభివృద్ధికి స్టీల్, సిమెంట్ అందజేస్తామని హామీ ఇచ్చారు.

**విద్యార్థికి చేయూత**

**కల్వకుర్తి రూరల్:** పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన 4వ తరగతి విద్యార్థి నవ్య అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతోంది. సమాచారం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు విద్యార్థి ఇంటికి వెళ్లి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రసూల్ ఖాన్, శ్రీకాంత్ నేత, రవూఫ్ తదితరులు ఉన్నారు.

**మిత్రుడి కుటుంబానిక ఆర్థిక భరోసా**

మండలంలోని తాండ్ర గామానికి చెందిన కటికె శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 2004–05 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులు మృతుడి భార్య, పిల్లలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందరూ కలిసి రూ..60 వేలు ఇద్దరు కుమార్తెలపై ఫిక్స్ డిపాజిట్ చేసి ఆదివారం పత్రాలు అందించారు.